


# నవభూమి

## జిల్లా అనుబంధం

24 జూన్ ,2025 మంగళవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


## రైతు భరోసా సదస్సు కోసం

# పకడ్బందీ ఏర్పాట్లు

◆58 రైతు వేదికల వద్ద ప్రత్యక్ష వీక్షణ

◆జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులకు ఆదేశాలు

◆సకల వ్యవసాయ భూములకు రూ.9,000 కోట్ల రైతు భరోసా

◆సచివాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి లైవ్ వీక్షణ

◆ జిల్లాలోని 58 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు

◆ మంగళవారం పండుగ వాతావరణంలో రైతు వేదికలు




**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:**రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 58 రైతు వేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణంలో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

## పెళ్లైన 2 నెలలకే

# నవవధువు ఆత్మహత్య



**ఖమ్మం-నవభూమి:** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణా మాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. కేపీహెచ్‌బీ ఎస్సై లింగం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, సాలె బంజరకు చెందిన మాలోతు శ్రీను, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె 19 ఏళ్ల పూజిత. ఆమెకు ఏప్రిల్ 16న, ఇంటి సమీపంలో నివసించే జాటోతు శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఉన్న ఒక ప్రసిద్ధ జ్యువెలరీ షోరూంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్నాడు.పూజిత జీవితంలో వివాదం చోటు చేసుకోవడానికి ఒక చిన్న వీడియో క్లిప్పింగ్ కారణమైంది. పెళ్లైన కొద్ది రోజుల తర్వాత, ఆమె పుట్టింట్లో ఉన్న సమయంలో, బంధువులతో కలిసి కూల్‌డ్రింక్ తాగింది. ఈ దృశ్యాన్ని శ్రీనివాస్ సోదరుడు, అతని అల్లుడు వీడియో తీసి, వాట్సాప్ ద్వారా శ్రీనివాస్‌కు పంపారు. ఈ వీడియోను చూసిన శ్రీనివాస్, తమ కుటుంబానికి పడని(శత్రువులు) వ్యక్తులతో పూజిత కూల్‌డ్రింక్ తాగడమేంటని ఆమెను వేధించడం ప్రారంభించాడు. వివాహం తర్వాత నూతన వధువుకు సరైన స్వేచ్ఛ, గౌరవం దక్కకపోవడాన్ని ఇది స్పష్టం చేస్తుంది. ఈ చిన్నపాటి అంశాన్ని అడ్డం పెట్టుకుని, శ్రీనివాస్ పూజితను నిరంతరం శారీరకంగా, మానసికంగా హింసించినట్లు తెలుస్తోంది.

వేధింపులు రోజురోజుకూ తీవ్రమవడంతో.. పూజిత తీవ్ర మనస్థాపానికి, ఒత్తిడికి గురైంది. భర్త, అతని కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న నిరంతర నిందలు, హింసను తట్టుకోలేక ఆమె విలవిల్లాడిపోయింది. శనివారం రాత్రి శ్రీనివాస్ ఇంటికి తిరిగి వచ్చేసరికి, పూజిత ఇంట్లో ఉరివేసుకొని కనిపించింది. ఈ దృశ్యం చూసి షాక్‌కు గురైన శ్రీనివాస్, ఆమెను కిందికి దించి, వెంటనే తన కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాడు.పూజిత మృతి వార్త తెలిసిన వెంటనే, ఆమె తల్లిదండ్రులు మాలోతు శ్రీను, నాగమణి, ఇతర కుటుంబ సభ్యులు సుమారు 20 మంది హుటాహుటిన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన తమ ఏకైక మనుమరాలు ఇక లేదని తెలిసి పూజిత నానమ్మ గుండెలవిసేలా రోదించడం అక్కడి వాతావరణాన్ని విషాదమయం చేసింది.పూజిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. కేపీహెచ్‌బీ పోలీసులు వెంటనే స్పందించారు. శ్రీనివాస్‌తో పాటు, అతని కుటుంబ సభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో న్యాయం జరగాలని పూజిత కుటుంబ సభ్యులు, పలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వైవాహిక బంధాల్లో గృహ హింస, వేధింపులను అరికట్టడానికి సామాజిక అవగాహన, కఠిన చట్టాల అమలు ఎంత అవసరమో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రభుత్వ, సామాజిక, కుటుంబ స్థాయిలలో సమిష్టి కృషి అవసరం.

## పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ

# సేవలను విస్తరిస్తాం

◆ ప్రజారవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలి

◆కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు


◆పాల్వంచ - ఉల్వనూరు ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే






**పాల్వంచ జూన్ 23 నవభూమి ప్రతినిది:** ప్రతి పల్లెకు ప్రజారవాణా ఆర్టీసీ ప్రయాణ సేవలను అందుబాటు లోకి తీసుకువస్తా మని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఉల్వనూరు ప్రాంతానికి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ సర్వీసులును లాంఛనంగా ప్రారంభించారు. తొలుత జండా ఊపి బస్ సర్వీసును ప్రారంభించాక మొదటి టికెట్ కొని బస్ లో అధికారులు, మహిళలతో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రధాన రోడ్ల సమస్యను పరిష్కరించామని, అతి త్వరలో అంతర్గత రోడ్లు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా రవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని, ఆర్టీసీ బస్సులలో సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవందర్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, నాయకులు మన్నెం వెంకన్న, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాస్, చెరుకూరి శేఖర్ బాబు, గిరి, కొంగర అప్పారావు, గౌస్, రెహమాన్, కరీం, లాసింగ్, రామాచారి, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి దుర్గా మహేష్, కొమిర్రాజు విజయ్, రాము, శాంతి వర్ధన్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డైరెక్టర్ పా ను కలిసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:**సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్ పా ను శాలువతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గౌతమ్ పొట్రు భద్రాచలం ఐపిడిఏ పిఓ గా ఈ జిల్లాలో పనిచేసే ఈ జిల్లా గిరిజన ప్రజల మన్ననలు పొందారని. అదేవిధంగా ఈరోజు సింగరేణి కాలరీస్ కంపెనీ డైరెక్టర్ పా గా పదవీ బాధ్యతలు చేపట్టి సింగరేణి కాలరీస్ కార్మిక వర్గానికి కూడ మరింత సేవలు చేసి సింగరేణి కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని, సింగరేణి కార్మికుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ కోరారు. అదేవిధంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వైరా నియోజకవర్గానికి సింగరేణి నిధులతో తన అభివృద్ధి చేయడానికి డైరెక్టర్ పా సహకారం అందించాలని కోరినారు.డైరెక్టర్ పా కలిసిన వారిలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, సింగరేణి కంపెనీ అడ్వకేట్ వెల్లంకి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ అడ్మిషన్‌లు ప్రారంభం



**కొత్తగూడెం, జూన్ 23 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల ( సిసిసి నస్పూర్, మంచిర్యాల లో) 2025-26 మొదటి సంవత్సరంలో 300ల సీట్లు ( సివిల్-60, కంప్యూటర్- 60, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్-60, మెకానికల్-60, మైనింగ్-60) పాలిసెట్ 2025 అర్హత పొందిన విద్యార్థులతో భర్తీ చేస్తారు. పైన తెలిపిన సీట్లలో 150 సీట్లు సింగరేణి ఉద్యోగుల / మాజీ ఉద్యోగుల పిల్లలు తమ దరఖాస్తులు 28.05.2025 నుండి 03.07.2025 వరకు %ట్ట్రజూం://ంఏజూ.ంఏజూశీశ్రీవ్‌వఎష్ట్రఅఱఎ.ఎశీఎ/శీఅశ్రీఱఅవఋఎఎఱం-ంఱశీఅ%) వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. ఇతరులు మిగిలిన 150 సీట్లు కన్వీనర్ కోటా ప్రవేశముకొరకు తెలంగాణ గవర్నమెంట్ ఆన్లైన్ %ట్ట్రజూం:// స్త్రజూశీశ్రీఎఏవ్.అఱఎ.ఱఅ% ద్వారా 24.06.2025 నుండి 28.06.2025 వరకు దరఖాస్తు చేసుకో వాలని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారి శ్రీనివాస్ కోరారు. సమాచారము కొరకు మొబైల్ నం. 9010222161, 8790112515, 9491144168 లను సంప్రదించాని కోరారు.

# అశ్వాపురం మండల నూతన తాసీల్దారుగా మణిధర్




**అశ్వాపురం జూన్ 23 నవభూమి:** అశ్వాపురం మండల నూతన తహసిల్దార్ గా మణిధర్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తహసిల్దార్ మణిధర్ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా వారికి వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి సారూ



**కొత్తగూడెం / అశ్వారావుపేట, జూన్ 23 నవభూమి ప్రతినిధి:** నిరుపేద కుటుంబానికి పెద్ద ఆపద వచ్చింది. కుటుంబపెద్ద అనారోగ్యంతో మంచానికి పరిమితమయ్యాడు. ఆయన పనిచేస్తేనే ఇల్లు గడుస్తుంది. దీంతో ఆకుటుంబ పరిస్థితి దయనీయం మారింది. రూ.లక్షల వైద్య ఖర్చులు భరించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన సవలం కాంతారావు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాన్సర్ బారిన పడ్డాడు, ఇప్పుడు కిడ్నీలు కూడా పాడవ్వడంతో ఇబ్బందులు మరింతగా పెరిగాయి. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కాంతారావు గత నెలలో ఖమ్మం, హైదరాబాద్ బసవతారక మరికొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, క్యాన్సర్ ముదిరిందని డాక్టర్లు చెప్పారు. ఈ ఆపరేషన్లకు సుమారు రూ.5లక్షలకు పైగా ఖర్చు అవుతుందని చెప్పారు. తాను పని చేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి ఉందని, ఇంత ఖర్చుతో వైద్య ఎలా చేయించుకోవాలో పాలు పోవడంలేదు. ఇప్పటికే వైద్యానికి రూ.80 వేలు ఖర్చు చేశామని సవలం సమ్మక్క భార్య తెలిపింది. ఆమే భర్త కి అన్నీ తానై సేవలు చేస్తోంది. తన భర్తని కాపాడాలని దాతలను వేడుకుంటోంది. ఫోన్ నంబర్ 8500917079 ఫోన్ పే ఉందని, దాతలు కరుణించి ఆదుకోవాలని సవలం సమ్మక్క కోరుకుంటుంది.

### కేంద్రం చట్టం చేస్తే
# పెన్షనర్ల దేశవ్యాప్త ఉద్యమం తప్పదు
## రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం హెచ్చరిక





**సత్తుపల్లి, నవభూమి, జూన్ 23 :** పెన్షనర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే దేశవ్యాప్తంగా ఉద్యమించడానికి లక్షలాదిమంది పెన్షనర్లు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కేంద్రాన్ని హెచ్చరించింది. ఆలిండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రధానికి మహా విజ్ఞాపన పత్రాన్ని అందచేసె కార్యక్రమాన్ని సోమవారం సత్తుపల్లిలో నిర్వహించారు. తొలుత సంఘ కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వనమారెడ్డి చెంచిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కేంద్రం ఓపియస్, సిపియస్ ల పేరుతో విభజించి పెన్షనర్ల ప్రయోజనాలను హరించిందన్నారు. మరో బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ బిల్లు చట్టంకాకుండా నిరోధించడానికే నిరసన ప్రదర్శిస్తున్నామన్నారు. చట్టం చేస్తే మాత్రం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న సంఘ యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ లు మాట్లాడుతూ కేంద్ర చట్టం వలన పెన్షనర్లకు జరిగే నష్టాన్ని వివరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు ర్యాలీగా సత్తుపల్లి తహశీల్దారు కార్యాలయానికి తరలివెళ్ళి భారత ప్రధానికి రాసిన లేఖను సూపరింటెండెంట్ శివకుమార్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రామిశెట్టి సుబ్బారావు, ఏయస్.ప్రకాశరావు, కమలకుమారి, శ్రీదేవి, బూరుగు దాసు, అద్దంకి వెంకటరత్నం, బోడేపూడి బాబు, కృష్ణయ్య, పురుషోత్తం, అప్పారావు, మధుసూదన్ రాజు, జి పి రెడ్డి తదితర సీనియర్ నాయకులు, పెన్షనర్ల సభ్యులు పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి.రామయ్య



**ఖమ్మం, నవభూమి జూన్ 23:** టీ యు సి ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలో ఖమ్మం జిల్లాకు చెందిన జి. రామయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డి శ్రీనివాసరావు, కె శ్రీనివాస్, సి వై పుల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిజామాబాదులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జరిగాయి. 21న బహిరంగ సభ కార్మిక ప్రదర్శన జరిగింది. 22వ తేదీన ప్రతినిధుల సభ జరిగింది. ఈ మహాసభలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జి రామయ్య మాట్లాడుతూ మహాసభ కార్మిక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం మరింతగా పోరాడాలని ఐక్య ఉద్యమాలు నిర్మించాలని బలమైన కార్మిక పోరాటాలతోనే మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయగలుగుతామని పిలుపునిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా అండతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింధని తెలిపారు. కగార్ పేరుతో ఆదివాసీ గిరిజనులపై కొనసాగిస్తున్న నర మేదాన్ని నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది. జూలై 9 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు హమాలీలకు ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని, ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు, సింగరేణి, ఆర్టీసీ రంగాలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఎల్ఐసి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలని గత ఐదు రోజుల నుండి విధులు బహిష్కరించి నిరవధిక నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారి ఆందోళనలకు టియుసిఐ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు, తక్షణమే కార్మికులకు వేతనాలు చెల్లించాలనీ డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి టియుసిఐ పనిచేస్తుందని తెలిపారు.

# అశ్వాపురం మండలంలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా





**అశ్వాపురం జూన్ 23 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలంలో ఉన్నటువంటి 24 గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సైడ్ కాలవలలో చెత్త చెదారం పిచ్చి మొక్కలను తొలగించి పంచాయతీలలో పారిశుద్ధ్యం, బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ చేయాలని, ఇండ్లలోని చెత్తను ప్రతిరోజు సేకరించి డంపు యార్డ్ కు తరలించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా స్తంబాలకు వీధి లైట్స్ పెట్టాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రిమల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, గొర్రెముచ్చు వెంకటరమణ, చిలకా వెంకటరామయ్య, మేడవరపు సుధీర్, యువజన అధ్యక్షులు గద్దాల రామకృష్ణ, మిట్ట కంటి సురేందర్ రెడ్డి, మామిళ్ళ రాము, చల్లా రాజేష్, బొర్రా శ్రీను, వల్లపోగు రాము, తదితర నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం

## అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన వారోత్సవాలు








**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా వారోత్సవాల్లో భాగంగా ఈనెల20 నుండి 26 వరకు మిషన్ పరివర్తన, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టినట్లు అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, లోకల్ బాడీస్ విద్యాచందన ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమం గురించి తెలిపారు. ఐడిఓసి లో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన అధ్యక్షతన జిల్లా అధికారులు లైన్ డిపార్ట్మెంట్స్ పాల్గొన్నాయి. మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే పాడు చేయవు, అవి మీ సామర్థ్యాన్ని నశింపజేస్తాయి. మాదకద్రవ్యాల పై విద్యార్థులకు మరియు యువకులకు జిల్లా నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లో, కళాశాలలో మాదకద్రవ్యాలపై వాటి వినియోగం ప్రభావం దుష్ఫలితాలు విరివిగా ప్రచారం చేయాలని యువత మాదకద్రవ్యాలకు లోను కాకుండా చూసే బాధ్యత ప్రతి వారిపై ఉన్నదన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి జిల్లా లో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్, దక్షిత ఫౌండేషన్ వారి ద్వారా భద్రాచలం లో ఏర్పాటు చేశారని, ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే వారికి సూచనలు సలహాలు, మందులు ఇచ్చి వారిని మత్తు నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తారు. జిల్లా నందు హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించి అక్కడి నుండి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు రవాణా కాకుండా చూసే బాధ్యత పోలీసులకు, ఎక్సైజ్ వారికి కాకుండా అరికట్టాల్సిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా తెలియ జేశారు. బానిసలైన వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారాన్ని అందిస్తే సూచనలు సలహాలు ఇస్తున్నారన్నారు. డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం – ఆరోగ్యంపై ప్రభావాలు పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు. ప్రతి పాఠశాల, కళాశాల నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డ్రగ్ ఫ్రీ జిల్లాగా తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన, రెవిన్యూ డివిజన్ అధికారులు మధు, దామోదర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ వెల్ఫేర్ అనసూయ, బీసీ వెల్ఫేర్ ఇందిరా మైనార్టీ వెల్ఫేర్ సంజీవరావు, ఎక్స్చేంజ్ పోలీస్ సిఐ కరంచంద్, వరప్రసాద్, నరేష్ పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్












**ఖమ్మం క్రైం, నవభూమి, జూన్ 23:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని నగరంలోని రిక్కబజార్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్యతిదిగా పాల్గొని అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చున్నారు. యువత మాదకద్రవ్యాల వైపు మళ్లించకుండా ప్రకృతి వైపు మళ్ళిస్తే నాటిన ప్రతి మొక్క మన భవిష్యత్తుకు బాటాలు వేస్తాయని గుర్తుచేశారు. ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి జి ఏ ఎన్ బి) టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100కు కానీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఏసీపీ ఏసిపి రమణమూర్తి, టూ టౌన్ సీఐ బాలకృష్ణ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశాంత, మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు కట్టా శేఖర్ రావు సుజాత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ సర్వీస్‌ని లెక్కించాలి

## ఐటిసి యాజమాన్యానికి, గుర్తింపు సంఘానికి ఐఎన్‌టియుసి వినతి





**బూర్గంపాడు జూన్ 23 నవభూమి:** గ్రాట్యుటీ లెక్కించేటప్పుడు కార్మికుని బదిలీ సర్వీసుని కూడా పరిగణలోకి తీసుకొని లెక్కించాలని కోరుతూ యాజమాన్యం వారికి ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చి రెడ్డి మాట్లాడుతూ గతంలో బదిలీ కార్మికునిగా పనిచేసే ఈ నెలలో పర్మినెంట్ కార్మికుడిగా రిటైర్డ్ అవుతున్న ఒక కార్మికుడు, తాను ఎనిమిది సంవత్సరాల బదిలీ సర్వీస్ కలిగి ఉన్నారు. కావున అతని ఎంప్లాయి సర్వీసు గ్రాడ్యుటీ లెక్కించేటప్పుడు యాజమాన్యం వారు కేవలం ఎంప్లాయి సర్వీస్ ని లెక్కిచకుండా అతని బదిలీ సర్వీస్ ని కూడా గ్రాట్యూటీ లెక్కించేయవలసిందిగా బదిలీ సర్వీస్ లెక్కించకపోవడం వల్ల సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు నష్టపోతున్నారు. దీని ముందుగానే లెక్కించి ఐఎన్టీయూసీ మిత్రపక్షాల వారు యాజమాన్యం వారిని కోరుతూ వినతి పత్రం అందజేశామన్నారు. దీనివలన భవిష్యత్తులో కూడా వందల మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు అదేవిధంగా గుర్తింపు సంఘం వారికి కూడా మెమోరాండం అందజేశారు కావున దీనినీ త్వరగా యాజమాన్యంతో చర్చించి కార్మికుడికి న్యాయం చేయవలసిందిగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలు కార్మికులు. బదిలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి: టిఆర్ఎస్ పార్టీ డిమాండ్





**బూర్గంపాడు జూన్ 23 నవభూమి:** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనలు మేరకు మొరంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి భవాని నకు అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు గురించి, సైడ్ డ్రైనేజ్ లో చెత్త చెదారం శుభ్రం చేయుట గురించి, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్యం గురించి స్పెషల్ ఆఫీసర్స్ నియామకం గురించి మెమోరాండం ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కగేందర్ రెడ్డి, మూల బాలి రెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, కురుకుంట్ల చిన్నపరెడ్డి, పేరం రామిరెడ్డి, బాలా నారాయణరెడ్డి, కామిరెడ్డి పద్మ, ఎక్కటి శ్రీనివాసరెడ్డి, పెద్దవీర్రాజు, బండారు సోమయ్య, రామ నరసయ్య, చేతుల సాయినాథ్, బర్ల బాబు, సెనగ అప్పారావు, బొర్రా భద్రయ్య, జమాల్, మౌలానా, కంటే శ్రీను. కృష్ణారెడ్డి పెద్ద ఎత్తున గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

పాల్వంచకు చెందిన మడిపల్లి నందిని తాను మూగ మరియు చెవిటి అని తాను పదో తరగతి వరకు చదువుకున్నానని, నిరుపేద అయిన తనకు సొంత ఇల్లు లేదని, కుటుంబ పోషణ కోసం ఏదైనా ప్రభుత్వ ఆఫీసులో చిన్నపాటి ఉద్యోగం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం రంగాపురం గ్రామానికి చెందిన బానోతు ఉపేందర్ తమది నిరుపేద కుటుంబమని, తమ కుమారుడికి గురుకులంలో సీటు కోసం టీ జి సెట్ పరీక్ష రాయాలని తెలియదని తమకు దగ్గరలో ఉన్న భద్రాచలం బీసీ గురుకుల వసతి గృహంలో ఆరో తరగతి అడ్మిషన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారికి ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు లక్ష్మీపురం గ్రామంలో చిన్న తరహా పరిశ్రమలో సుమారు 1000 మంది కార్మికులు నివసిస్తున్నారని, వారి అవసరాలు తీర్చడం కోసం లక్ష్మీపురం గ్రామంలో సంత నిర్వహణకు పంచాయతీ వారు అనుమతి ఇచ్చారని, బూర్గంపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పోలీసు శాఖ పర్యవేక్షణ కొరకు దరఖాస్తు చేసిన సదరు పోలీసు శాఖ అధికారులు స్థల పరిశీలన చేయడం లేదని అనేకసార్లు లక్ష్మీపురం సంత అనుమతి కోసం పోలీసు శాఖ వారిని సంప్రదించటం జరిగిందని కావున సమస్యను పరిష్కరించి పోలీసు వారు స్థలం పరిశీలన జరిపి సంత పెట్టుకొనుటకు అనుమతించే విధంగా చర్యలు చేపట్టగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు. అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ బి. జి కొత్తూరు గ్రామానికి చెందిన మర్రి కృష్ణారెడ్డి అశ్వాపురం మండలం నెల్లిపాక రెవిన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 433/8 0-30 కుంటలను బి. జి కొత్తూరు గ్రామం వాస్తవ్యులు అయినా మర్రి సోమిరెడ్డి దగ్గర 17.07.2019 నా క్రయం పొంది, సబ్ రిజిస్టర్ కార్యాలయం బూర్గంపాడు లో తన పేరున రిజిస్ట్రేషన్ అయిందని, కావున తన స్వాధీనంలో గల భూమికి రెవెన్యూ వారి నుండి తన పేరు న పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం అశ్వాపురం తాసిల్దార్ కి ఎండార్స్ చేశారు. కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామపంచాయతీకి చెందిన జాడి సాంబలక్ష్మి తమకు మొదటి విడత లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనదని పంచాయతీ సెక్రటరీ, ఏఈ గారు వచ్చి ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఇంటి స్థలం కూడా చూసుకొని వెళ్లారని, అందరితో సమానంగా ఇల్లు వస్తుందని సెక్రటరీ చెప్పారని మళ్లీ సెక్రటరీ ని అడగగా ఇందిరమ్మ కమిటీ వాళ్లు తీసేసారని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం తుఫాన్ సమయంలో తమ పెంకుటిలో నుండి సుమారు నాలుగు అడుగుల ఎత్తు నుండి వరద పోవడం వల్ల ఇల్లు గోడలు మరియు ఇల్లు కుంగిపోయినదని తాసిల్దార్, ఎంపీడీవో వచ్చి మీకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఇందిరమ్మ కమిటీ వారు తమ పేరును మంజూరైన ఇల్లును తొలగించారని,విచారణ చేయించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పిడి హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు.

# గిరిజన యువత అభివృద్ధికి పోలీసు శాఖ కృషి

- ◆ అడిషనల్ ఎస్పీ నరేందర్
- ◆ వంద మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించిన పోలీసులు



**గుండాల జూన్ 23 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు, మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే రవాణా శాఖ అధికారుల సహకారంతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది. వారికి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి.నరేందర్ చేతుల మీదుగా లైసెన్స్ కాపీలను సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి. నరేందర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొంతమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తనిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని యువతను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రవాణా శాఖ అధికారుల సహకారంతో డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించిడంలో కృషిచేసిన గుండాల సీఐ రవీందర్, కానిస్టేబుల్ శంకర్ ను ప్రత్యేకంగా అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.యస్.పి. యన్.చంద్రభాను, గుండాల సీఐ లోడిగ రవీందర్, గుండాల యస్.ఐ రవూఫ్ గుండాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి:మాల మహానాడు డిమాండ్



**బూర్గంపాడు జూన్ 23 నవభూమి:** వైరా మండలం, సిరిపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య సోమవారం ఖమ్మం జిల్లా, వైరా మండలంలోని, సిరిపురం గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను ఎంతటి వారినైనా పోలీసు వారు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అంబేద్కరిజాన్ని వ్యతిరేకించే దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బూర్గంపాడు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లి రవి వర్మ బూర్గంపాడు మండల అధ్యక్షుడు పిల్లి లాలయ్య పోలీస్ వారిని డిమాండ్ చేయడం జరిగింది. ఈ విషయంపై పినపాక ఇన్చార్జి పిల్లి రవి వర్మ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎస్పీ ఈ విషయంపై స్పందించి పోలీసు వారిని అప్రమత్తం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి దేశద్రోహం కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధపడతామని పినపాక నియోజకవర్గం మాలమహానాడు తరపున హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి



**గార్ల, నవభూమి, జూన్ 23:** రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం తో పాటు కలుపు నివారణ చేపట్టడం వల్ల పంటలు అధిక దిగుబడులు సాధించ వచ్చునని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు అన్నారు. మండలం పరిధిలోని పినిరెడ్డి గూడెం లో సోమవారం పత్తి క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర పోషన యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు, సూచనల కోసం వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించాలన్నారు. పంటలకు రసాయనిక ఎరువులను వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని, ఆఖరి దుక్కి లో జింక్ సల్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులతో కలుపకుండా విడి విడిగా ఎకరానికి 20 కిలోలు వాడాలని సూచించారు. కలుపు నివారణ నివారణ కోసం మందుల పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని రామారావు కోరారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**గార్ల, నవభూమి, జూన్ 23:** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, గార్ల మండల కమిటీ అధ్యక్షుడు పి. దాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం గార్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అందించిన వినతి పత్రం ప్రతులను స్థానిక విలేఖరులకు అందించారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం మూడు నెలలైన వేతనాలు విడుదల చేయలేదని, దీంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి తలపెట్టిన సమ్మె లో కార్మికులు భాగస్వాములు కావాలని వారు కోరారు.

## అదనపు కలెక్టర్‌కు బిఆర్ఎస్ వినతిపత్రం





**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇన్చార్జి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు డబల్ బెడ్ రూములను మంజూరు చేయాలని జిల్లా నాయకులు వై ఆర్ నాయుడు, కార్మిక నాయకుడు తెలంగాణ సురేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ వి రమణ, నన్నేబోయిన వీరభద్రం, రేగడి మధు, సరళ, ఉమా, స్వరూప, జయ రాణి, చంటి, మోత్కూరు రాము తదితరులు పాల్గొన్నారు.

# 27న రెడ్డిగూడెం క్రీస్తుజ్యోతి కళాశాలలో జాబ్ మేళా

## ఖమ్మం ఆర్‌సిఎం బిషప్ ఆశీస్సులతో డాన్ బాస్కొ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**మోదుగు ఆదమ్/నవ భూమి/ జూలురుపాడు :**రోమన్ కాథలిక్ చర్చి ఖమ్మం డయాసిస్ బిషప్ మోస్ట్ రైట్ రెవరెండ్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆశీస్సులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు డాన్ బాస్కో జాబ్ ప్లేస్ మెంట్ ఇండియా సంస్థతో కలిసి జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు సంబంధితకార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. దానికి సంబంధించి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 27వ తేదీ శుక్రవారం తల్లాడ మండలం రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాల వేదిక నిర్వహిస్తున్నారు. కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. 10 వ తరగతి నుంచి ఉన్నత విద్య చదివిన వారు అర్హులు.18 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరికి ఆహ్వానం.అభ్యర్థులు మూడు సెట్ ల రెజ్యూం (బయో డేటా) పత్రాల






తో హాజరు కావలెను. అనేక కంపెనీలు పాల్గొనబోతున్న ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగులు పాల్గొని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రిజోనెన్స్ కళాశాలలో అవగాహన సదస్సు





**ఖమ్మం క్రైం, నవభూమి, జూన్23:** అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిజోనెన్స్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకంతో మనిషి జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో నాడీ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. చెడు అలవాట్లకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడుతారని అన్నారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్టేషన్లో సమాచారం అందించాలన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా

## ఈవో శ్రీనివాసరావుకి వినతిపత్రం

**భద్రాచలం జూన్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యం పనులు వెంటనే చేయాలి, వీధిలైట్లు ప్రతి కాలనీలో వేయాలి, డ్రైనేజీ పూడిక లు తీయాలి, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బి ఆర్ యస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ మానే రామకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా 18 నెలల పాలన గడిచిన సరే ఇచ్చిన ఆరు గ్యారంటీలు హామీలు ఈరోజు వరకు కూడా అమలు కాలేదు అని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు అమలు చేసేంతవరకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ప్రభుత్వం పై ఆందోళన చేస్తూ ప్రశ్నిస్తూనే ఉంటాం భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలు



చేసేంతవరకు కూడా దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడతమని అన్నారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ నాయకులు మహిళా నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# డైట్ కళాశాలలో సదస్సు






**ఖమ్మం క్రైం, నవభూమి జూన్ 23 :** అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మం అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ టేకులపల్లి లోని డైట్ కాలేజ్ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో భాగంగా యువత, విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని ప్లకార్డులు ప్రదర్శించారు. నాటిన ప్రతి మొక్కను రక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని సూచించారు.

# పది విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన మాజీ ఈవో విష్ణుమూర్తి





**ఏర్రుపాలెం,నవభూమి,జూన్ 23:** మండల పరిధిలో జమలాపురం ఉన్నత పాఠశాల లో10వతరగతిచదివిఉత్తీర్ణులైనవిద్యార్థు లకుగ్రామానికిచెందిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి సోమవారం ప్రోత్సాహకాలు నగదు అందించారు.తనభార్య భానుమతి జ్ఞాప కార్థం జమలాపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన13 మంది విద్యార్థు లలో మండల ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు,రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 3000 రూపాయలు నగదు,చేతి వాచ్లు,పెన్నులు అందించారు.అలాగే మిగిలిన 11 మంది విద్యార్థులకు కూడా వాచ్,పెన్నులు అందించారు.ఈ సందర్భంగా దాత విష్ణు మూర్తి మాట్లాడుతూ తనభార్య దివంగత జమలాపురంగ్రామ పోస్టుమాస్టర్ భానుమతి జ్ఞాపకార్థం జమలాపురంపాఠశాల విద్యా ర్థులకు ఈ బహుమతులు అందించినట్లు తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలలో చదివి,ప్రభుత్వం అందించే సదుపాయాలనుసద్వినియోగం చేసుకొని ఉన్నతశిఖరాలనుచేరాలనిఆకాంక్షించారు.అదేవిధంగా ఈ విద్యాసంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితా లుసాధించాలన్నారు.హెచ్ఎంనాగులాంచ జ్యోతిశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దాతవిష్ణుమూర్తినిఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల కృష్ణ,యాకోబు,వత్సల దేవి,పద్మజ,సోమ లక్ష్మి,తిరుమల,సుమలత,లక్ష్మి,శ్రీను,లక్కి రెడ్డి నారాయణరెడ్డి,విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# టీడీపీ టౌన్ అధ్యక్షుని మాతృమూర్తి మృతి

**ఏర్రుపాలెం,నవభూమి,జూన్ 23 :** తెలుగు దేశంపార్టీ ఎరుపాలెం టౌన్ అధ్యక్షులు ఎస్కే లాలు,కార్యదర్శి మస్తాన్ తల్లి ఎస్కె కాసింబి సోమవారంఉదయంగుండెపోటు తో మృతి చెందారు.కాసింబి మరణ వార్త తెలియగానే రాష్ట్ర తెలుగుదేశం నాయ కులు డాక్టర్ వాసిరెడ్డిరావ ునాథం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమందుల సామేలు ఆధ్వర్యంలో నాయకులు,కార్య కర్తలు కాసింబి మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో గురిజాలసత్యనారాయణ,గూడూరు వెంకటేశ్వర రెడ్డి,దేవరకొండ మోహన్రావు, జవాజి భాస్కరరావు,శీలం నాగిరెడ్డి, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,వేముల వెంకటేశ్వరరావు,వంకాయలపాటి జగన్, యర్రమలకిషోర్ రెడ్డి,వాసిరెడ్డిశివకుమారి ,రాజా,గంగారపు కృష్ణారావు,చాట్ల బాబు రావు,ఎర్రుపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కె ఇస్మాయిల్ తదితరులు పాల్గొని కాసింబి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించి వారి కుమారులను ఓదార్చరు.

# నిరుపేద విద్యార్థినికి 'జాంబవ వారసులం' ఆర్థిక చేయూత

## అభినందించిన సోషల్ వెల్ఫేర్ డిడి కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, నవభూమి జూన్ 23 :** ఎన్ఐటి దుర్గాపూర్ పశ్చిమబెంగాల్ లో చదుతున్న నిరుపేద విద్యార్థినికి 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు మానవత్వంతో ఆర్థికసాయం అందజేసి ఆదుకోవడం అభినందనీయమని సోషల్ వెల్ఫేర్ డిడి కస్తాల సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా, వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చెరుకూరి సాంబమూర్తి, లలిత దంపతుల కుమార్తె చెరుకూరి నివేదిత పశ్చిమబెంగాల్ లోని ఎన్ఐటి దుర్గాపూర్ లో ప్రస్తుతం బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది, ఫైనల్ ఇయర్ కాలేజీ ఫీజు కొరకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు అందరూ కలిసి సమకూర్చిన 53,500- రూపాయలను సోమవారం ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ లో ఖమ్మం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ చేతులమీదుగా విద్యార్థిని నివేదితకు అందించటం జరిగింది. ఈ సందర్భంగా నివేదిత కుటుంబ సభ్యులు జాంబవవారసులం గ్రూపు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థిని చదువుకోవడానికి ఆర్థికసాయం అందించిన జాంబవవారసులం గ్రూపు సభ్యులను డిడి కస్తాల సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు కిన్నెర వెంకటేశ్వర్లు, పేరెల్లి శ్రీను, బొజ్జ గంగన్న, గుండ్ల రవి, మరికంటి కన్నారావు, ఆరెంపుల అంబేద్కర్, పెనుగూరి కోటేశ్వరరావు, చేకూరి చైతన్య, పల్లెపోగు కృష్ణ, బొబ్బిలి భరత్ చంద్ర, నెమలి కిశోర్, శ్రీను, సుదర్శన్, పరిమళ రాము, మహేష్, తిరుమలరావు, కోటి, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రివేణి ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం, నవభూమి జూన్ 23:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో త్రివేణి విద్యాసంస్థల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రాంతంలో కొత్తగూడెం పట్టణంలో విద్య సేవ చేయాలనే సంకల్పంతో పురుడు పోసుకున్నది త్రివేణి విద్యాసంస్థ. 32 ఏళ్ల విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు త్రివేణి సొంతం. బోధనాభ్యాసన కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రముఖమైంది అయితే అందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల అవసరం ఎంతో ఉంది. సరిగ్గా ఇది గుర్తించిన త్రివేణి యాజమాన్యం అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత శాస్త్రీయమైన విద్యా విధానాలతో పాఠ్యాంశాల బోధన వలన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో త్రివేణి పాఠశాల తన యొక్క ప్రత్యేకతను నిలుపుకొని అగ్రస్థానంలో నిలిచింది అని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో తెలియచేసారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, యాక్టివిటీ బేస్ట్ ఎడ్యుకేషన్, ఐఐటి ఫౌండేషన్, ఐఐటి ఇంపాక్ట్, ఇగ్నైట్ ఎడ్యుకేషన్ సిస్టం, మొదలైన కార్యక్రమాలతో విద్యారంగంలో ఎప్పటికప్పుడు నూతనంగా వస్తున్న విధానాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ శిక్షణను అందిస్తున్నది త్రివేణి పాఠశాల. అత్యుత్తమ సౌకర్యాలతో సైన్స్ ల్యాబ్, అపారమైన పుస్తక సంపదతో గ్రంథాలయం త్రివేణి పాఠశాల ప్రత్యేకత అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ గణితం సులభంగా నేర్చుకోవడం కోసం అబాకస్, ముందు జరిగిన తరగతులకు సంబంధించిన అంశాలను వెంటనే రివిజన్ చేసుకోవడం కోసం స్టడీ అవర్ ప్రోగ్రాం, వీటితో పాటుగా వేకప్ కాల్స్, గేమ్స్ అండ్ డ్రాయింగ్ కల్చరల్ ఆక్టివిటీస్, ఇంట్రా అండ్ ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం నిరంతరం త్రివేణిలో జరుగుతూనే ఉంటుంది. అంతేకాక విద్యార్థుల రక్షణ ప్రధాన అంశంగా వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం కోసం త్రివేణి అన్ని క్యాంపస్లు కూడా క్లోజ్ సర్క్యూట్ కెమెరాలతో పర్యవేక్షించడం జరుగుతుంది. ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు ఆచరణాత్మక పద్ధతిలో బోధించడం కోసం ఫీల్డ్ ట్రిప్స్ తరచుగా నిర్వహించడం త్రివేణి ప్రత్యేకత అని తెలియచేసారు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నా త్రివేణి విద్యాసంస్థలు 1994వ సంవత్సరం జూన్ 23వ తేదీన నూట ముప్పై ఐదు మంది విద్యార్థులతో ఆరుగురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో ప్రారంభమై నేడు దాదాపు 13 వేలకు పైగా విద్యార్థులు 1000 మందికి పైగా బోధన బోధ నేతర సిబ్బంది 15 బ్రాంచ్ లు 24 క్యాంపస్లతో ఐదు జిల్లాల్లో త్రివేణి విద్యాసంస్థలు విద్యారంగంలో చేస్తున్న కృషి ఫలితంగా రాష్ట్రస్థాయిలోనూ జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ఫలితాలను త్రివేణి విద్యార్థులు సొంతం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి మార్కుల విధానంలోనూ అత్యధిక మార్కులను సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించింది త్రివేణి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా అవార్డులు కూడా అనేకం త్రివేణి విద్యార్థులకు లభించాయి .ప్రతి సంవత్సరం ఐఐటి జేఈఈ పరీక్షలలో జాతీయస్థాయిలో అత్యుత్తమమైన ప్రతిభ కనబరుస్తూ పదిలోపు ర్యాంకులను సొంతం చేసుకుంటున్నారు త్రివేణి విద్యార్థులు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక ట్రిపుల్ ఐటీలు ఐఐటీలు ఎన్ఐటీలు మొదలైన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో త్రివేణి విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా చేరి చదువుకుంటున్నారు. త్రివేణి పాఠశాలలో చదువుకొని అమెరికా లాంటి దేశాలలో స్థిరపడిన త్రివేణి పూర్వ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇలాంటి ప్రత్యేకతలు ఉన్న త్రివేణి పాఠశాల 1993వ సంవత్సరంలో అత్యుత్తమ విద్యని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా అందించాలని సంకల్పంతో చిన్ననాటి చదువు ముందు కాలానికి వెలుగు అనే లక్ష్యంతో గొల్లపూడి జగదీష్ కోటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వరరావు డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లు డైరెక్టర్లుగా కలిసి కృష్ణవేణి జూనియర్ కళాశాలను స్థాపించి జూనియర్ కళాశాల కంటే పాఠశాల రంగంలో విద్యార్థులకు ఎక్కువగా అండగా నిలువవచ్చు అనే సంకల్పంతో త్రివేణి పాఠశాలను నెలకొల్పడం జరిగింది. అట్టి ఈ త్రివేణి విద్యాసంస్థలు ఈరోజు దినదిన ప్రవర్ధమానమై అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థగా వెలుగొందుతున్నది. గ్రామీణ స్థాయిలోనూ వజ్రాలాంటి విద్యార్థులను సమాజానికి అందించిన త్రివేణి పాఠశాల దినదిన ప్రవర్ధమానమై భవిష్యత్తు తరాలకు ఆధారమై అత్యుత్తమ ఫలితాలతో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించాలని కోరుకుందాం అని పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సంజీవ్ నాయక్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ జూన్ 23 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** సేవా లాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్ జన్మదిన వేడుకలు సోమవారం ఆయన అభిమానులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి ఆయన అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న ఇల్లెందు నియోజకవర్గం వరకు వివిధ పట్టణాల్లో, గ్రామాల్లో సంజీవ్ నాయక్ జన్మదిన వేడుకలను ఎంతో ఉత్సాహంగా ఆయన అభిమానులు జరిపారు. లంబాడా హక్కుల కోసం పోరాటం చేయడంలోనూ, ప్రత్యేక తెలంగాణా ఉద్యమ చేయడంలోనూ, సేవా లాల్ సేన కార్యక్రమాల్లో, లగచర్ల, సెంట్రల్ యూనివర్సిటీ విషయంలో ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ సంజీవ్ నాయక్ ఆందోళన చేయడంలో తనదైన ముద్ర కనిపించింది. అధికార పక్షానికి చెమటలు పట్టించడంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కి సంజీవ్ నాయక్ ఒక ఉద్యమ అసెట్ గా నేడు ఉపయోగపడుతున్నాడు. తనను నమ్మి తనవెంట తిరిగే కార్యకర్తలను మంచిగా చూసుకోవడంలో సంజీవ్ నాయక్ ది అందెవేసిన చెయ్యి అని చెప్పవచ్చు. అలాంటి తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలు అంటే పార్టీలకు అతీతంగా అనేక మంది జరుపుకోవడం విశేషం. హైదరాబాద్, సూర్యాపేట, ఇల్లెందు, కొత్తగూడెం, బయ్యారం తదితర ప్రాంతాల్లో సంజీవ్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. బంజారాలు అనేక మంది సంజీవ్ నాయక్ ను తమ ఆరాధ్య దైవంగా భావించడం చూస్తుంటే ఒక నాయకుడిని ఇంతగా కూడా అభిమానిస్తారా అని ఆశ్చర్యం వేస్తుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఇల్లెందు అసెంబ్లీ టికెట్ ను సంజీవ్ నాయక్ ఆశించారు. సంజీవ్ నాయక్ తో పాటు అనేక మంది అర్హులైన అభ్యర్థులకు టికెట్ ఇవ్వని మూలంగానే కెసిఆర్ కొద్ది తేడాతో అధికారాన్ని కోల్పోయారనే తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా చూసినా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కి వచ్చిన ఓటింగ్ శాతం కూడా చాలా తక్కువే అనే విషయం కూడా తెలిసిందే. మూడున్నర సంవత్సరాల తరువాత జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం సంజీవ్ నాయక్, ఇంతకాలం అధికారాన్ని అనుభవించిన వారికంటే కూడా ఇప్పుడు నిత్యం జనంలో ఉంటూ ఎక్కువగా కష్టపడుతున్నారు. సంజీవ్ నాయక్ కష్టానికి ఫలితమే సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆయన అభిమానులు జరిపిన జన్మదిన వేడుకలే ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి





**మణుగూరు జూన్ 23 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవము 20 జూన్ 2025 నుండి 26.06.2025 వరకు అవగాహన వారోత్సవాల్లో భాగంగా జడ్పీ హెచ్ ఎస్ సమితి సింగారం పాఠశాల నందు మణుగూరు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని వారి భవిష్యత్తును మార్గ నిర్దేశం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ నాగబాబు, ఎస్సై ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డిసిహెచ్ఎస్ రవిబాబు

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవోగా మార్తి సాయి మోహన్ యాదవ్ నియామకం





**మణుగూరు జూన్ 23 నవభూమి ప్రతినిధి:**సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిసిహెచ్ఎస్ రవి బాబు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ సాయి మోహన్ యాదవ్ ను అర్.ఏం.ఓ గా నియమిస్తూ డిసిహెచ్ యస్ రవిబాబు నియామక పత్రాన్ని అందజేశారు. అర్ ఎం ఓ గా నియామకం అయన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్ ను వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ



**జూలురుపాడు, జూన్ 23 (నవ భూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. నియోజక వర్గానికి సంవత్సరానికి 3500 చొప్పున పంపిణీకి రూపకల్పన చేసింది.మండలానికి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామంలో మొత్తం అర్హులైన వారికి ఆవాసాలు కేటాయించింది. జూలూరుపాడు మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంగళవారం స్థానిక శాసన సభ్యులు మాళోతు రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం సాయంత్రం 3.00 గంటలకు ఆర్యవైశ్య కళ్యాణమండపము నందు జరుగునని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పారిశుధ్యంపై పంచాయతీ అధికారికి వినతి పత్రం



**ములకలపల్లి జూన్ 23 నవభూమి:** ములకలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వీధి లైట్లు, మంచినీటి సమస్యలు, పారిశుధ్యం మరియు డ్రైనేజీ వ్యవస్థలు పారిశుధ్యం సమస్యలను పరిష్కరించాలని తెలియజేస్తూ పంచాయతీ అధికారికి కి వినతి పత్రం అందజేసిన ములకలపల్లి మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి, యువ నాయకులు పుష్పాల సాయి, జై భీమ్ నరసింహా, మురళి శ్రీను, సొందు మోట రవి, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాష్





**ములకలపల్లి జూన్ 23 నవభూమి:** మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ మోట స్పెషల్ ఆఫీసర్ సుభాష్ అన్నారు. సోమవారం నాడు ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామంలో ఏర్పాటుచేసిన ధర్తీ ఆభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అవసరమని, అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు అందించడానికి అన్ని శాఖల అధికారులు మీ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నందున గిరిజన కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని అన్నారు. కొండరేడ్ల గిరిజన గ్రామాలలో పి యం జన్మన్ పథకము ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన రైతుల కొరకు కరెంట్, బోరు, మోటార్లు మరియు నిరుద్యోగ కొండరెడ్ల యువతీ యువకులకు సబ్సిడీతో ఉపాధి పొందడానికి వివిధ పథకాలు అందిస్తున్నామని అలాగే కొండరెడ్ల గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, అందరూ తప్పనిసరిగా మీకు ఇష్టమైన పథకాలను తీసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని తప్పనిసరిగా గిరిజనులు విద్యార్థులు అందరినీ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. అనంతరం ఈఎంఆర్ స్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నది లేనిది తెలుసుకొని పిల్లలను పాఠశాలల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ములకలపల్లి ఎంపీడీవో రేవతి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ఒలింపిక్ డే రన్










**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, తెలంగాణా ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త అద్వర్యంలో ఒలంపిక్ డే రన్ 2025 సందర్భంగా ఉదయం 6.00 గంటలకు రైల్వే స్టేషన్ నుండి ప్రకాశం స్టేడియం వరకు ఒలంపిక్ టార్చ్ (జ్యోతి) ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి, ర్యాలీ నిర్వహించారు.రాబోయే రోజుల్లో జిల్లా కేద్రంగా 50 ఎకరాలలో అన్ని రకాల హంగులతో కొత్త స్టేడియం నిర్మిస్తామని, సీఎం కప్ -2024 ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీ మన జిల్లా కు దక్కడం ఆనందంగా గా ఉన్నదన్నారు. అలాగే క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని క్రీడాకారులని ఉద్దేశించి ఒలంపిక్ డే రన్ ని ప్రారంబించడం జరిగిదన్నారు.ఈ ఏడాది ఒలంపిక్ డే స్లోగన్ మూవ్, లెర్న్, డిస్కవర్ - టుగెథర్ ఫర్ ఏ బెట్టర్ వరల్డ్ ప్రపంచ వ్యాప్తంగా క్రీడల ద్వారానే ఇది సాధ్యం అప్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, సెక్రటరీ నరేష్, క్రీడాసంఘాల ప్రతినిధులు నాగ సీతారాములు గారు, యుగెందర్ రెడ్డి, మహిధర్, వై. వి. రావు,కాసి హుస్సేన్, రమేష్, ఉదయ్, నిరంజన్, మొగిలి, నబి, కళ్యాణ్, నాగేందర్, మల్లికార్జున్, క్రీడాకారులు, ఎన్ సీ సీ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, యువకులు ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేశారు.

## టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములుకు సన్మానం



**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:** ఇటీవల టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగ సీతారాములు ను సోమవారం ఆయన నివాసంలో కోయగూడెం ఎస్టీ సంఘ కాంగ్రెస్ నాయకులు సీతారాములు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన బడుగు బలహీన వర్గాల వ్యక్తి, అందరికి అందుబాటులో ఉండే నికార్సైన కాంగ్రెస్ వాది నాగా సీతారాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్, మాలోత్ రమేష్, మాలోత్ మంగ్యా,కంగాల కోటేశ్వరరావు, వజ్జా శ్రీనివాసులు, కంగాల శ్రీనివాసరావు, సోలం రామయ్య, సోలం రామకృష్ణ, సోలం కిరణ్, దోమసరి వెంకటేశ్వర్లు, ఈసం పాపారావు, కంగాల జాన్, వాడే నవీన్, వాడే సర్వేశ్వరరావు, బానోత్ శివ, తాటి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట జూన్ 23 నవభూమి ప్రతినిధి:** దమ్మపేట విశాల సహకార పరమితి సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వేలాది మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయం నేరుగా జమ చేయడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మంజిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుకి అశ్వారావుపేట నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటాలతో పాటుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్,ఆయిల్ ఫామ్ కమిటీ అడ్వైజర్ మెంబర్ ఆలపాటి శ్రీరామచంద్ర ప్రసాద్, జిల్లా అధిక కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫహీమ్ దాదా



**కొత్తగూడెం జూన్ 23 నవభూమి ప్రతినిధి:** మిషన్ భగీరథ పనులు అంటూ రామవరం మార్కెట్ లోని రోడ్డును రెండు సార్ల తొవ్వి పనులు ఆలస్యం అవుతుంటే రామవరం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫహీమ్ దాదా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రామవరం మెయిన్ మార్కెట్ అయినటువంటి రోడ్డును గత రెండు మూడు నెలల క్రితం మిషన్ భగీరథ పైప్లైన్ కొరకు జెసిబి లతో తవ్వి మరల ఇప్పుడు తవ్వి పనులు ఆలస్యం అవుతుంటే రామవరం వ్యాపారస్తులు, స్కూల్స్ కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు రామవరం ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని త్వరగా తిను పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు గత నెల క్రితం రామవరం వచ్చి రోడ్డును చూసి త్వరగా పనులు పూర్తి చేసి రామవరం వ్యాపారస్తులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డును నిర్మించాలని అధికారులను కోరారని ఆయన వ్యాపారస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బేటి గురుమూర్తి, ఖయ్యూం, మర్రి గోపి, వంశీ, దాసు, రణధీర్, అల్లకొండ గోపి, శ్యామ్, వ్యాపారస్తులు పాల్గొన్నారు..

## మాస శివరాత్రి సందర్భంగా పెద్దమ్మ గుడిలో రుద్ర హెూమం







**పాల్వంచ టౌన్ జూన్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో మాస శివరాత్రిని పురస్కరించుకొని సోమవారం రుద్ర హెూమం ఉదయం ఆలయ ఆవరణంలోని యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవ మూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు నిర్వహించి, అనంతరం రుద్ర హెూమం జరిపించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ రుద్ర హెూమంలో ముగ్గురు (3)దంపతులు పాల్గొన్నారు. రుద్ర హెూమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్ర ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు చెవుగాని పాపారావు దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ మృతి



**రామవరం, జూన్ 23 :** క్రమశిక్షణకు మారుపేరు, నిబద్ధతకు నిలువుటద్దం వంగాల శ్రీనివాస్ (56) మరణం ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్కి తీరని లోటు అని సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష అన్నారు. సింగరేణి కొత్తగూడం ఏరియాలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్గా విధులు నిర్వహించే శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్లో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. ఆయన మృతికి సంతాప సూచకంగా ఏరియాలోని ఎస్ అండ్ పి సి కార్యాలయంలో సంతాప సభను నిర్వహించారు. ముందుగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందడం బాధగా ఉందని, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, షిఫ్ట్ జమిందార్, కె.కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ హనోక్ రాజ్, యాక్టింగ్ క్లర్క్ సురేశ్, ఏ ఐ టి యు సి ఫిట్ సెక్రటరీ జె.రాంబాబు, మల్లికార్జున్, మైసరాజేశ్, కోడి నవీన్ , క్రాంతి, కప్పల శ్రీనివాస్, పిట్టల చంద్రమోహన్, సుద్దాల శంకర్, ప్రైవేట్ సెక్యూరిటీ నూకరాజు, ఈశ్వర్, కిరణ్, జూల రాజేశ్, ప్రైవేట్ సెక్యూరిటీ, డ్రైవర్లు పాల్గొన్నారు. శ్రీనివాస్కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్వస్థలం ఇల్లందులో మంగళవారం అంత్యక్రియలను నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మధిరలో కూలీలకు దుస్తుల పంపిణీ

**మధిర, జూన్ 23 :** మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్ ద్వారా సామాజిక సేవకుడు లంక కొండయ్య సోమవారం కూలీలకు దుస్తులు అందజేశారు. రాజమండ్రి నుంచి మధిరలో కాల్వల పూడికలు తీయడానికి కూలీలు వచ్చారు. ఆ కూలీలకు లంక కొండయ్య మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్ ద్వారా సేకరించిన పాత బట్టలను పంపిణీ చేయడంపై పట్టణానికి చెందిన ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, షేక్ జహంగీర్, మైలవరపు చక్రి మాట్లాడుతూ.. కొండయ్య మధిర పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎయిడ్స్, కరోనాపై ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. ఎన్నో అవార్డులు పొందిన ఆయన నిరుపేదలకు పాత బట్టలు సేకరించి అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.